


# ఈ విడియో లో బట్ట అంచుల్ని రోల్డ్ హెమ్మి , లేక మీకు బాగా పరిచయం ఉన్న పీకో ఎలా చెయ్యాలో మీరు నేర్చుకుంటారు










ముందుగా మీరు ఒక పొడవాటి పల్చని బట్ట లేదా దుప్పటా తీసుకోవాలి ..అంటే జార్జెట్ , పట్టు బట్ట తీసుకోవాలి ..పీకో , లేదా రోల్డ్ హెమ్మింగ్ ఫుట్ నీ తీసుకోవాలి పీకో ఫుట్ మీకు కుట్టు మిషన్ తో పాటు ఎక్సెసరీస్ కిట్ తో వస్తుంది.

పీకో ఫుట్ ని ఎలా అమర్చాలో తెలుసుకుందాము.

సూదిని టాప్ మోస్ట్ పాయింట్ బ్యాలన్స్ వీల్ ని మీ కేసి కదుపుతూ తీసుకు వెళ్ళాలి .. ఆ తరువాత ఫుట్ క్లాంప్ లీవర్ ను ఫుట్ A వరకు తీసుకు వెళ్ళాలి. ఇప్పుడు పీకో ఫుట్ ని అలైన్ చేసి ఫుట్ క్లాంప్ లివర్ ని దానికి అటాచ్ చెయ్యడానికి కిందకు దింపాలి.

స్టిచ్ పేటన్ సెలక్టర్ C వద్దకు సెట్ చెయ్యాలి , ఆ తరువాత స్టిచ్ లెంగ్త్ సెలక్టర్ ని 2 వద్ద సెట్ చెయ్యాలి , ఈ సెట్టింగ్ లతో మీ రోల్డ్ క్వాలిటీ చాలా సూపర్ ఫైన్ గా ఉంటుంది.

ఇప్పుడు బట్టను తీసుకొని దాన్ని తిరగేసి పట్టుకోవాలి , ప్రెషర్ ఫుట్ దగ్గర సరిగ్గా అంచులను అలైన్ చేసి మిషన్ స్టార్ట్ చేసి ముందు రెండు , మూడు కుట్లు వెయ్యాలి.

ఆ తరువాత ప్రెషర్ ఫుట్ ని పైకెత్తి బాబిన్ ని సూదిలో దారాన్ని బయటికి లాగాలి , దారాన్ని బాగా పొడుగ్గా వదిలేలా చేసి కత్తిరించాలి. అప్పుడే హెమ్మింగ్ సమయం లో పట్టుకోడానికి వీలు గా ఉంటుంది .

ఆ తరువాత దారాన్ని పీకో ఫుట్ కింద మళ్ళీ ఎక్కించాలి , ఫుట్ రోల్ పార్ట్ గుండా బట్ట అమర్చాలి , ఇలా చేసిన తరువాత లివర్ ని ప్రెస్ చేసి ఫుట్ బట్టను మీదకు దింపాలి .



అదనంగా ఉన్న దారాన్ని నెమ్మదిగా ప్రెషర్ ఫుట్ కింద కు జరిపి కుట్టిన బట్టను జాగ్రత్తగా చుట్టాలి.
దారపు అంచుతో దాని లాగాలి , ఆ తరువాత మిషన్ ని రన్ చేసి ఫ్యాబ్రిక్ పీకో ఫుట్ లోపలికి వెళ్ళేలా చూడాలి.

ఆ తరువాత దాన్ని కర్లింగ్ చెయ్యాలి , నెమ్మదిగా మిషన్ స్పీడ్ పెంచి రోల్డ్ హెమ్ ని కుట్టాలి , అంతా సమానంగా ఉండడమ్  కోసం  బట్టను మృదువుగా జరుపుతూ ఉండాలి..అప్పుడు ఆ బట్ట మన వేళ్ళ మధ్య నుంచే స్మూత్ గా జారుతూ ఉంటుంది.. మిషన్ దాన్ని కుడుతూ ముందుకు జరుపుతూ ఉంటుంది.

మీరు ఒక అంచుకు చేరుకున్నా తరువాత ఫుట్ పైకి ఎట్టి దారాన్ని కొంచెం మిగిలేలా ఉంచి కత్తిరించాలి. అప్పుడే అవతలి పక్క బట్టని పీకో ఫుట్ కింద నుంచి జరపడానికి వీలౌతుంది.



ఇదే విధంగా బట్ట ఇతర సైడ్ లు కూడా చేసి అదనంగా వేలాడుతున్న దారపు పోగుల్నీ కత్తిరించాలి .

మీకు బాగా అలవాటు అయ్యేలా రకరకాల మెటీరియల్స్ మీద మీరు ప్రాక్టీస్ చెయ్యాలి ..అప్పుడే మీ భవిష్యత్ కళాఖండాలు ఎంతో అబ్బురపరుస్తూ అందరి మనసుల్ని దోచుకుంటాయి...!!! మీకు బాగా అలవాటు అయ్యేలా రకరకాల మెటీరియల్స్ మీద మీరు ప్రాక్టీస్ చెయ్యాలి ..అప్పుడే మీ భవిష్యత్ కళాఖండాలు ఎంతో అబ్బురపరుస్తూ అందరి మనసుల్ని దోచుకుంటాయి.